# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 363 | పేజీలు: 5 | వెల: రూ.4/- | ఆదివారం 17 ఆగస్టు 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## ముంబైలో భారీ వర్షంతో అతలాకుతలం

### వరదలు ముంచెత్తడంతో జనం అవస్థలు

ముంబై, న్యూఢిల్లీ, ఆగస్టు 16 (నమస్తే ఉదయం)

భారీ వర్షాలు ముంబైని ముంచెత్తుతున్నాయి.గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు శనివారం వరదలు ముంబైని అతలాకుతలం చేశాయి. వీధులు, రోడ్లపై భారీ ఎత్తున వరద నీరు నిల్చిపోవడంతో జనజీవనం స్తంభించిపోయింది. విక్రోలీ పార్క్ సైట్ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడి ఇద్దరు చనిపోయారు.. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. శనివారం భారీ వర్షాలు కురుస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. మరోవైపు భారీ వర్షాలతో లాతోర్ జిల్లా వణికిపోతోంది. జిల్లాలో టెర్నా, మంజారా నదుల ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. భారీ వరద ముంపు ఉన్నందున నది పరివాహక ప్రాంతంలో ప్రజలు వెంటనే ఖాళీ చేయాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

# వర్షాలపై సీఎం రేవంత్ సమీక్ష



### భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తం కండి
### వాగులు వంకలు పొంగే ప్రమాదం ఉంది
### కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్లి సమాచారం సేకరించాలి
### సహాయ బృందాలతో సమన్వయం చేసుకోవాలి
### అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

హైదరాబాద్, ఆగస్టు 16 (నమస్తే ఉదయం)

భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం.. జగిత్యాల మినహా 15 జిల్లాల్లో అధిక వర్షపాతం, మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని సీఎం తెలిపారు. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనే వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం ఉన్నతాధికారులతో మాట్లాడారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ..మిగతా 2లో

## కోర్టులకు అలా చేసే అధికారం లేదు

### మోదీ ప్రభుత్వం సంచలనం



న్యూఢిల్లీ, ఆగస్టు 16 (నమస్తే ఉదయం)

గవర్నర్లు, రాష్ట్రపతి బిల్లులు ఆమోదించేలా కోర్టు గడువు విధించవచ్చా అనేదానిపై సుప్రీంకోర్టు ఇటీవల కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు నోటీసులు పంపించింది. బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదానికి గడువు విధించే అధికారం కోర్టులకు ఉండదని కేంద్రం స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు, రాష్ట్రపతి నిర్దిష్ట గడువులోగా ఆమోదించాలని కోర్టులు ఆదేశిస్తుంటాయి. ఇటీవల ఈ అంశం తీవ్ర వివాదాస్పదమైంది. ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు కూడా చేరింది. అయితే కోర్టులు ఇలా ఆదేశించవచ్చా అనే దానిపై అభిప్రాయాలు చెప్పాలని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు అత్యున్నత న్యాయస్థానం నోటీసులు ఇటీవల జారీ చేసింది. దీంతో సుప్రీంకోర్టుకు కేంద్ర ప్రభుత్వం ..మిగతా 2లో

# దేశంలోనే తొలి పూర్తి స్థాయి డిజిటల్ అక్షరాస్యత రాష్ట్రంగా కేరళ

### ఆగస్టు 21న అధికారికంగా ప్రకటించనున్న కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్



హైదరాబాద్, ఆగస్టు 16 (నమస్తే ఉదయం)

దేశంలోనే వందశాతం అక్షరాస్యత కలిగిన రాష్ట్రం కేరళ మరో అరుదైన ఘనత సాధించింది. త్వరలోనే వందశాతం డిజిటల్ అక్షరాస్యత కలిగిన రాష్ట్రంగాను అవతరించనుంది. దీనిని ఆగస్టు 21న కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తిరువనంతపురములో అధికారికంగా ప్రకటించనున్నారు. డిజి కేరళం- ఫుల్ డిజిటల్ లిటరసీ ప్రాజెక్ట్ ఆధారంగా ఈ మైలురాయిని అందుకుంది. వయసు, విద్య, ఆర్థిక స్థితి సంబంధం లేకుండా ప్రతి ఒక్క పౌరుడికి డిజిటల్ టెక్నాలజీ ప్రయోజనాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. తిరువనంతపురంలోని పుల్లంపుర పంచాయితీ ఆదర్శంతో ఈ ప్రాజెక్టను రాష్ట్రవ్యాప్తంగా చేపట్టింది కేరళ. ఇది దేశంలోనే తొలి పూర్తి స్థాయి డిజిటల్ అక్షరాస్యత కలిగిన గ్రామంగా ఖ్యాతి ..మిగతా 2లో



## క్రమశిక్షణా కమిటీకి రాజగోపాల్ వ్యవహారం: పిసిసి

హైదరాబాద్, ఆగస్టు 16 (నమస్తే ఉదయం)

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహారం క్రమశిక్షణా కమిటీ చూసుకుం టుందని, ఆయన ఏ ఉద్దేశంతో అన్నారో తెలుసు కుంటామని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుకుంటున్నారని మునుగోడు నియోజక వర్గం అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా వివక్ష చూపిస్తున్నారని రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజగోపాల్ రెడ్డి వ్యవహారం పరిశీలించాలని క్రమశిక్షణ కమిటీని ఆదేశించామని, రాజగోపాల్ రెడ్డి వ్యవహారాన్ని క్రమశిక్షణ కమిటీ చూసుకుంటుందని తెలియజేశారు. బిసి రిజర్వేషన్ల విషయంలో త్వరలో స్పష్టత వస్తుందని, మార్వాడీలు మనలో ఒకరని, వారిని వెళ్లగొట్టే హక్కు ఎవరికీ లేదని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే తెలంగాణ ప్రాజెక్టుల గురించి టిడిపి ఆలోచించడం లేదని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తెలిపారు. కూటమి ప్రభుత్వం నుంచి టిడిపి బయటికి రావాలని అన్నారు. అద్దంకి మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతోందని మండిపడ్డారు. తమ వాట కోసం.. తాము కొట్లాడితే మీకు వ్యతిరేకం ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఆంధ్రా నీటి పంపకాల్లో బిజెపి నష్టం కలిగిస్తోందని అద్దంకి దయాకర్ విమర్శించారు.

## నేటి నుంచి బీహార్‌లో ఓట్ అధికార్ యాత్ర

### లాపతా ఓట్ అంటూ రాహుల్ పోస్ట్
### నిమిషం నిడివితో ఎక్స్‌లో వీడియో
### సెప్టెంబర్ 1 వరకు బీహార్ అంతటా రాహుల్ పర్యటన

న్యూఢిల్లీ, ఆగస్టు 16 (నమస్తే ఉదయం)

ఓట్ చోరీకి పాల్పడుతోందంటూ ఎన్నికల కమిషన్‌పై వరుస విమర్శలు గుప్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ మరోసారి ఓట్ల చౌర్యంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. హాస్యం, వ్యంగ్యం మేళవించిన స్పూఫ్ వీడియోను శనివారంనాడు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎన్నికల సంఘం బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు వ్యతిరేకంగా, ప్రజల ఓటు-హక్కుపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ఆదివారం 'ఓటు-అధికార్ యాత్ర'ను చేపట్టనున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేత అఖిలేష్ ప్రసాద్ సింగ్ తెలిపారు. ఆయన శనివారం పాట్నాలో జరిగిన మీడయా సమావేశంలో మాట్లాడుతూ.. బీహార్‌లో



ఓటు- అధికార్ యాత్రను ససారం నుంచి రాహుల్ గాంధీ ప్రారంభించనున్నారు. ఈ యాత్ర బహుశా ..మిగతా 2లో

# పోలవరంను కూలవరం అనగలరా?





### అక్కడో నీతి.. ఇక్కడో నీతా
### కాళేశ్వరంను ఎందుకు రిపేర్ చేయరు
### బీజేపీ, కాంగ్రెస్‌ల తీరుపై
### మండిపడ్డ కేటీఆర్

హైదరాబాద్, ఆగస్టు 16 (నమస్తే ఉదయం)

కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా? అని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పలు ప్రశ్నలు సంధించారు. ఎన్నికల వేళ అనుమానాస్పదంగా కుంగిన మేడిగడ్డ ..మిగతా 2లో

# వర్షాలపై సీఎం రేవంత్ సమీక్ష

**మొదటి పేజీ తరువాయి...**

ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించామని, వారు కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపడతారని సీఎం తెలిపారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు- ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని సీఎం ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని సీఎం ఆదేశించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి



రాకపోకలు పూర్తిగా నిషేధించాలని.... పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు- చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటు-వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటు-లో ఉంచుకోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ప్రాణనష్టం, ఆస్తినష్టం,పశునష్టం చోటుచేసు కోకుండా జాగ్రత్తలు వహించాలని సీఎం తెలిపారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పురపాలక, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో సాగాలని సీఎం సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.



## శ్రీ తిరుమలయ్య గుట్ట స్వామిని దర్శించుకున్న కొత్తకోట వందేమాతరం యోగ టీం సభ్యులు

కొత్తకోట, ఆగస్టు 16(నమస్తే ఉదయం) కొత్తకోట పట్టణ కేంద్రానికి చెందినవందేమాతరం యోగా టీం సభ్యులు శ్రావణ శనివారం సందర్భంగా వనపర్తిలో శ్రీ తిరుమలయ్య గుట్టమీద శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.





## దేశంలోనే తొలి పూర్తి స్థాయి డిజిటల్ అక్షరాస్యత రాష్ట్రంగా కేరళ

**మొదటి పేజీ తరువాయి...**

గడించింది. దీనిని ఆదర్శంగా తీసుకుని 2022లో ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చేసింది. ప్రభుత్వ డిజిటల్ సేవలు, ఆన్‌లైన్ పేమెంట్లు, అధికారిక పత్రాలైన వివిధ సర్టిఫికెట్లు సులభంగా అందించేలా ఇది కృషి చేస్తుంది. ప్రభుత్వ సేవలన్నీ డిజిటల్‌గా అందించడంతో ఏ ఒక్క పౌరుడు వెనుకబడకూడదని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించుకుంది.అమలులో భాగంగా 14 ఏళ్లు పైబడిన వారిలో డిజిటల్ పరిజ్ఞానం లేనివారిని గుర్తించింది. ఆ తర్వాత వారికి డిజిటల్ శిక్షణ ఇచ్చారు. ఇందులో స్మార్ట్‌ఫోన్ వినియోగంతో పాటు ఇంటర్నెట్ బ్రౌజింగ్, వీడియో, ఆడియో కాల్స్ చేయడం, ఫొటోలు, వీడియోలు డౌన్ లోడ్ చేయడం నేర్పించారు. దీంతో పాటు యూట్యూబ్, సోషల్ మీడియా వాడకంతో పాటు ప్రభుత్వ ఈ సేవలు, బేసిక్ బ్యాంకింగ్ ఆపరేషన్స్ ఎలా చేయాలో శిక్షణ ఇచ్చారు.

83లక్షల కుటుంబాల్లోని 1.5కోట్ల ప్రజలను సర్వే చేశారు

ఇందులో 21,88,398 మందిని డిజిటల్ నిరాక్షరాస్యులుగా గుర్తించారు.

అందులో 21,87,966 మందికి ట్రైనింగ్ ఇచ్చారు.

21,8,667 (99.98శాతం) మంది దాదాపు విజయవంతంగా డిజిటల్ అక్షరాస్యత పరీక్షను పాస్ అయ్యారు.

తొలి టెస్ట్‌లో పాస్ కాని వారికి మరోసారి శిక్షణ ఇచ్చి పరీక్ష పెట్టారు.

ఈ పరీక్షను ఆర్థిక, స్టాటిస్టికల్ అఫైర్స్ శాఖ ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించారు.

ఇందుకోసం మొబైల్ అపికేషన్‌తో పాటు వెబ్‌సైట్‌ను అభివృద్ధి చేశారు.

## కోర్టులకు అలా చేసే అధికారం లేదు

**మొదటి పేజీ తరువాయి...**

లిఖిత పూర్వకంగా వివరాలు వెల్లడించింది. అందులో బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదానికి గడువు విధించే అధికారం కోర్టులకు ఉండదని కేంద్రం స్పష్టం చేసింది. కొన్ని విషయాల్లో కోర్టులు జోక్యం చేసుకున్నట్లయితే రాజ్యాంగపరంగా గందరగోళం ఏర్పడే ఛాన్స్ ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. గవర్నర్లు అంగీకారం చెప్పే విషయంలో సమస్యలు ఉన్నాయని.. కానీ ఇలా గడువు విధిస్తే రాష్ట్రపతి, గవర్నర్ల అత్యున్నత స్థాయిని తగ్గించినట్లు అవుతుందని మోదీ సర్కార్ అభిప్రాయపడింది. ప్రజాస్వామ్య పాలనలో ఈ రెండు స్థానాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని.. వాళ్ల విధుల్లో ఏవైనా లోపాలు ఉంటే కోర్టుల పరంగా కాకుండా రాజ్యాంగపరమైన వ్యవస్థ ద్వారా పరిష్కరించాలని సూచనలు చేసింది. ఇక వివరాల్లోకి వెళ్తే.. ఇటీవల తమిళనాడు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్.రవి ఆమోదించలేదు. దీంతో అధికార పార్టీ నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. బిల్లులు గవర్నర్ ఆమోదించకుండా తనవద్దే ఉంచుకోవడం సరైంది కాదని అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వాలు పంపే బిల్లులు రాష్ట్రపతి లేదా గవర్నర్ గరిష్ఠంగా 3 నెలల్లోగా ఆమోదించాలని లేదా తిప్పి పంపిచాలని చెప్పింది. అయినప్పటికీ గవర్నర్లు బిల్లులు జాప్యం చేస్తే సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని పేర్కొంది. ఇది న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని పేర్కొంది. ఆర్టికల్ 142 ప్రకారం సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉన్నట్లు ధర్మాసనం తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పందించారు. ఈ వ్యవహారంలో గవర్నర్, రాష్ట్రపతికి గడువు విధించే నిబంధన రాజ్యాంగంలో లేదని తెలిపారు. అలాంటప్పుడు సుప్రీంకోర్టు ఎలా తీర్పునిచ్చిందని ప్రశ్నించారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు గడువు విధింపుపై అభిప్రాయాలు చెప్పాలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలోనే దీనిపై స్పందించిన కేంద్రం.. కోర్టులకు గవర్నర్, రాష్ట్రపతికి గడువు విధించే అధికారం కోర్టులకు లేదని స్పష్టం చేసింది.

## పోలవరంను కూలవరం అనగలరా?

**మొదటి పేజీ తరువాయి...**



పిల్లర్లపై విమర్శలు చేస్తున్నారు. 24 గంటల్లో భాజపా నేతలు ఎన్డీఎస్‌ఏను దించి భారత రాష్ట్ర సమితిపై బురదజల్లారు. కొట్టుకుపోయిన పోలవరం కాఫర్ డ్యామ్‌పై భాజపా నేతలు మౌనంగా ఉన్నారు. పోలవరం కాఫర్ డ్యామ్ రెండోసారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్ఏకు కనిపించట్లేదా అని ప్రశ్నించారు. మేడిగడ్డలో 2 పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అని విమర్శిస్తున్నారు. కాంగ్రెస్, భాజపా నేతలకు పోలవరాన్ని కూలవరం అనే ధైర్యం ఉందా అని కేటీఆర్ ప్రశ్నంచారు.జాతీయ హోదా ఇచ్చి మరీ.. సాక్షాత్తూ ఎన్డీఏ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం కాఫర్ డ్యామ్, రెండో సారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్ఏకు కనిపించడం లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాళేశ్వరంలోని మేడిగడ్డలో రెండు పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అని కారుకూతలు కూసిన కాంగ్రెస్, బీజేపీ నేతలకు 'పోలవరంను.. కూలవరం' అనే దమ్ము ధైర్యం ఉందా..? అని అడిగారు.తెలంగాణకు వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా..? అని ప్రశ్నించారు. ఏకంగా 10 అడుగుల వెడల్పు.. 7 నుంచి 8 అడుగుల లోతుకు కుంగిన పోలవరం కాఫర్ డ్యామ్‌ను గుట్టుచప్పుడు కాకుండా ఏపీలో యుద్ధప్రాతిపదికన రిపేర్ చేస్తుంటే.. తెలంగాణలో మాత్రం 20 నెలలు కావస్తున్నా మేడిగడ్డ బ్యారేజీ వద్ద తట్టెడు సిమెంట్‌కు దిక్కులేకపోవడానికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి మూర్ఖత్వమే అని కేటీఆర్ మండిపడ్డారు. 2020లో పోలవరం డయాఫ్రం వాల్ రెండేండ్లకే కొట్టుకుపోయినా ఇప్పటికీ ఉలుకు లేదు, పలుకూ లేదు. మరోసారి ఏపీలో పోలవరం కాఫర్ డ్యామ్ గోదావరిపాలైనా, ఇటు- తెలంగాణలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలి 8 మంది మరణించినా ఇప్పటికీ ఎన్డీఎస్ఏ అడ్రస్ లేదు. పంజాబ్‌నే తలదన్నే స్థాయిలో తెలంగాణలో వ్యవసాయ విప్లవాన్ని సృష్టించి, దేశానికే అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ రైతును తీర్చిదిద్దిన కేసీఆర్‌పై కక్షతో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సాగిస్తున్న మూకుమ్మడి కుట్రలను కాలరాస్తాం.. తెలంగాణకు జీవనాడి అయిన కాళేశ్వరం ప్రాజెక్టును కంటికి రెప్పలా కాపాడుకుంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. జై తెలంగాణ.. జై కాళేశ్వరం.. అని కేటీఆర్ నినదించారు.



## పాకిస్థాన్‌లో జల విలయం

### 220 మంది మృతి

న్యూఢిల్లీ, ఆగస్టు 16 (విశాల తెలంగాణ)

దాయాది దేశం పాకిస్థాన్ లో వర్షం విలయం సృష్టించింది. పలు ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఇప్పటివరకూ 220 మంది మృతి చెందారు. మన దేశంలోనే కాదు.. పక్కనే ఉన్న మన శత్రుదేశాన్ని వరుణుడు ఒదలడం లేదు. ఇప్పటి మన దేశంలో ఉత్తరాఖండ్, జమ్మూ కాశ్మీర్ లో క్లౌడ్ బరస్ట్ నేపథ్యంలో కొండ చరియలు విరగిపడ్డాయి. తాజాగా పాకిస్థాన్ లో పలు చోట్ల క్లౌడ్ బరస్ట్ జరిగింది. దీంతో పాకిస్తాన్ లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్ లో పలు ప్రాంతాలు నీట మునిగాయి. దీంతో 220 మంది పైగా మృది చెందినట్టు పాకిస్థాన్ ప్రభుత్వం వెల్లడించింది. మరోవైపు ఈ వరదల్లో పలువురు గాయపడ్డారు. మరికొందరు గల్లంతైనట్లు అధికారులు తెలిపారు.

ముఖ్యంగా ఖైబర్‌పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని లోయర్ దిర్, బజౌర్, అబోటాబాద్, జబ్రారీతో సహా పలు ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు సంభవించాయి. వర్షాల దాటికి కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ జల విలయంతో ఈ విధ్వంసం జరిగినట్లు తెలుస్తోంది. ఆ ప్రాంతాల్లో పరిస్థితి భయంకరంగా వుంది.

మరణాల సంఖ్య ఊహకు అందనంగా వుంటుందని భయపడుతున్నారు. వరదల కారణంగా పదుల సంఖ్యలో భవనాలు దెబ్బతిన్నాయి. మరికొన్ని నీటితో కొట్టుకుపోయాయి. పలువురు ఇల్లు కోల్పోయి రోడ్డునపడ్డారు. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్ మొత్తం పర్వతలు, లోయలు అచ్చం జమ్మూ కాశ్మీర్ పోలీ ఉంటుంది. దీంతో అక్కడ వర్షాలకు ప్రజలు అల్లాడుతున్నారు. ముఖ్యంగా వరదదాటికి వంతెనలు సైతం కొట్టుకుపోవడంతో బాధితులకు సహాయకచర్యలు అందించడంలో జాప్యం జరుగుతోంది. ఇక పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ ప్రాంతంలోని బల్టిస్థాన్ హైవే సహా పలు రహదారులు జలదిగ్బంధంలో వున్నాయి. నీరు తగ్గితేగానీ అక్కడి పరిస్థితిని అంచనా వేయలేమంటోంది అక్కడి ప్రభుత్వం .



## నేటి నుంచి బీహార్‌లో ఓట్ అధికార్ యాత్ర

**మొదటి పేజీ తరువాయి...**

సెప్టెంబర్ 1న ముగియనుంది. ఈ యాత్ర ముగిసేవరకు రాహుల్ రాష్ట్రంలోనే ఉండనున్నారు. ఈ యాత్ర కోసం ముందుగానే అనుమతులు తీసుకున్నాము. ఈ యాత్ర రాష్ట్రంలోని 25 జిల్లాలను కవర్ చేస్తుంది. ఆగస్టు 20, 25, 31 తేదీల్లో యాత్రకు విరామం. సెప్టెంబర్ 1 పాట్నాలో జరిగే ర్యాలీతో ఈ యాత్ర ముగుస్తుంది. ఈ యాత్రలో బీహార్ అసెంబ్లీ ప్రతిపక్షనేత తేజస్వియాదవ్ పాల్గొంటారు. ఆర్‌జెడితోపాటు- ఇండియా బ్లాక్‌లోని ఇతర పార్టీలైన వామపక్ష పార్టీల నేతలు కూడా పాల్గొనున్నారని ఆయన అన్నారు.

బిహార్ ఓటర్ల జాబితాలో లోపాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. దీనికి వ్యతిరేకంగా 'లాపతా ఓటు-' అనే -టైటిల్‌తో వీడియోను ఎక్స్‌లో శనివారం విడుదల చేశారు. నిమిషం నిడివి ఉన్న ఆ వీడియోలో.. పోలీసు స్టేషన్‌లో ఓ వ్యక్తి తన ఓటు- చోరీ చేశారని, ఇంకా లక్షల ఓట్లు- చోరీ అయ్యాయని అధికారులకు ఫిర్యాదు చేస్తారు. పోలీసు సిబ్బంది చెక్ చేసి అందులో తమ ఓట్లు- కూడా గల్లంతుకావడంతో నిర్ఘాంతపోతారు. అలా ఆ వీడియా ముగుస్తుంది. దీనిని రాహుల్ తన అధికారిక ఎక్స్‌లో పోస్టు చేస్తూ.. ఓటర్లందరూ చైతన్యంతో ఓ ఉద్యమంలా ముందుకు సాగాలి. మీ ఓటు- చోరీ అయితే మీ ప్రాథమిక హక్కు చోరీ అయినట్లే అని పేర్కొన్నారు. దీనికి వ్యతిరేకంగా మనమందరం ఉద్యమంగా పోరాడి మన హక్కులను కాపాడుకుందామన్నారు. ఓట్ల చోరీ అనేది 'దూ ఆర్ డై' సమస్యగా కాంగ్రెస్ పేర్కొంది. ఓట్లు- గల్లంతైన వారి కోసం ఓ వెబ్ పోర్టల్‌ను కూడా ప్రారంభించింది. అందులో పోల్ ప్యానెల్ నుంచి ఓట్ల గల్లంతుకు వ్యతిరేకంగా నమోదు చేసుకోవడానికి, అధికారుల నుంచి జవాబుదారీతనం కోరడానికి, డిజిటల్ ఓటరు జాబితాల డిమాండ్‌కు మద్దతు తెలియజేయడానికి ఆ వెబ్ పోర్టల్‌ను ప్రారంభించింది.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతో బాబుల్ రెడ్డి నగర్ రూపురేఖలు మారనున్నాయి

**సోమ శ్రీనివాస్ గుప్తా.**
**నిన్న కాంగ్రెస్ పార్టీలో కలిశారు.....**
**నేడు కాలనీలో రోడ్డు పడింది....**


మైలార్ దేవుపల్లి: ఆగస్టు 16( నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక చొరవతో మైలార్ దేవుపల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ రూపు రేఖలు త్వరలో మారనున్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు


సీసీ రోడ్డు పనులను అనుచరులతో కలిసి పరిశీలిస్తున్న సోమ శ్రీనివాస్ గుప్తా,

సోమ శ్రీనివాస్ గుప్తా తెలిపారు. శనివారం బాబుల్ రెడ్డి నగర్ లో 25 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సోమ శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ.... బాబుల్ రెడ్డి నగర్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక హామీ ఇవ్వడం జరిగిందని అందులో భాగంగానే బాబుల్ రెడ్డి నగర్ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. బాబుల్ రెడ్డి నగర్ లో నెలకొన్న సమస్యలను విడతలవారీగా పరిష్కరించడంతో పాటు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని గడపగడపకు చేర్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓం ప్రకాష్, రవి ముదిరాజ్, కిషోర్ కురుమ, దినేష్, నాగరాజు, జగదీష్, పూజారి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**నిన్న కాంగ్రెస్ పార్టీలో కలిశారు....**
**నేడు కాలనీలో రోడ్డు వేశారు....**

వడ్డించేవాళ్లు మన వాళ్ళు అయితే బంతిలో ఏ మూలన కూర్చున్న కొదవ ఉండదు... అనే సామెతను నిజం చేస్తూ... మైలార్ దేవుపల్లి డివిజన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ లో జరిగింది. నిన్న మొన్నటి వరకు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న బాబుల్ రెడ్డి నగర్ లో అడిగిందే తడవుగా 25 లక్షల రూపాయల అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. అందుకు కారణం బాబుల్ రెడ్డి నగర్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సోమ శ్రీనివాస్ గుప్తా తన అనుచరులతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరడం. కాంగ్రెస్ పార్టీలో చేరి 25 గంటలు కాకముందే శనివారం బాబుల్ రెడ్డి నగర్ కాలనీలో 25 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను మొదలుపెట్టారు. రోడ్డు పనులు ప్రారంభం కావడంతో బస్తీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


శుక్రవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సోమ శ్రీనివాస్ గుప్తా.



# మార్కండేయనగర్‌లో ఘనంగా 'ఉట్టి' కార్యక్రమం

రాజేంద్రనగర్, ఆగస్టు 16(నమస్తే ఉదయం): శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఘనంగా నిర్వహించారు. చిన్నారులు చిన్ని కృష్ణుడు, గోపికల వేశాధరణలతో ఆకట్టుకున్నారు. శనివారం కాటేదాన్, లక్ష్మీగూడ, మైలార్దేవ్పల్లి, రాజేంద్రనగర్, అత్తాపూర్, ఉప్పర్ పల్లి తదితర ప్రాంతాల్లో శ్రీకృష్ణ భగవానునికి ప్రత్యేక పూజలు చేశారు. మార్కండేయ నగర్ లో నవోధయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జెండా కూడలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీవీరాంజనేయస్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడు గద్దె క్రిష్ణ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉట్టి కొట్టె కార్యక్రమాన్ని ఆయన బస్తీ కమిటీ అధ్యక్షుడు విడెం రమేష్, యూత్ కమిటీ అధ్యక్షుడు కోట పవన్ కుమార్ తదితరులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వసుదైక కుటుంబం సంస్కృతి, సంప్రదాలయు ఉట్టిపడే విధంగా ప్రత్యేక వేశాధరణతో అక్కడి చేరుకున్న చిన్నారులు ఉట్టి కొట్టేందుకు పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో బస్తీ కమిటీ ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్ కుమార్, ప్రతినిధులు శిరందాసు నరేందర్, వర్కాల చందు, యూత్ ప్రతినిధులు బండి మధుగౌడ్, ఉడుత నురేష్, భానుచందర్, యాదగిరి భాస్కర్ ,బాత్కు అజయ్ యాదవ్, శిరందాసు ప్రభాకర్, లింగం, నరేష్, గంట వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

బుద్వేల్, ఆగస్టు 16(నమస్తే ఉదయం): మైలార్దేవుపల్లి డివిజన్ బాబుల్ రెడ్డినగర్ బస్తీలో రూ. 25లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులు శనివారం ప్రారంభమైనాయి. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ సహకారంతో ఈ పనులు జరుగుతున్నాయని స్థానిక నాయకులు సోమ శ్రీనివాస్ గుప్తా అన్నారు. రాబోయే కాలంలో ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ నాయకత్వంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓం ప్రకాశ్, కిషోర్, రవి మ దిరాజ్, దినేశ్, నాగరాజ్, జగదీశ్, పుజారి రవి లు పాల్గొన్నారు.


బాబుల్ రెడ్డి నగర్ లో రోడ్డు పనులు

# ఈసా వాగులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం స్వాధీనం


కిస్మత్ పూర్ బాబమ్మ కాలనీ సమీపంలోని ఈసా నది లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

బుద్వేల్, ఆగస్టు 16(నమస్తే ఉదయం): కిస్మత్పూర్ బాబమ్మ కాలనీ ని ఆనుకుని ఉన్న ఈసా కాలువ లో నలబై సంవత్సరాల వ్యక్తి మృతదేహాన్ని రాజేంద్రనగర్ పోలీసులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. మృతుని ఒంటిపై డ్రాయర్, షర్ట్ మాత్రమే ఉంది. చేపలు పట్టడానికి ఈసా కాలువ పక్కన ఉన్నప్పుడు హిమాయత్సాగర్ జలాశయం గేట్లు ఎత్తగా వచ్చిన నీటి ప్రవాహానికి కొట్టుకుపోయి ఉంటాడనే అనుమానాలు కలుగుతున్నాయి. మృతుని వివరాలు తెలియాల్సి ఉంది. మృతదేహం కుళ్లిన స్థితిలో ఉన్నట్లు రాజేంద్రనగర్ ఎస్ఐ కిషోర్ తెలిపారు. గుర్తు తెలియని మృ తదేహం లభ్యం అన్నట్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.



# అత్తాపూర్ ఇస్కాన్ దేవాలయంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

రాజేంద్రనగర్,ఆగస్టు16(నమస్తే ఉదయం)రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ ఇస్కాన్ టెంపుల్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అభిషేకాలు,పూజలు నిర్వహించారు.ఉదయం నుంచి దాదాపుగా 20 వేల మంది దర్శించుకున్నారు.కృష్ణాష్టమి సందర్భంగా హరే రామ హరే కృష్ణ స్వర్ణలతో దేవాలయం అంతా భక్తిశ్రద్ధలతో మారుమోగిపోయింది.ఇస్కాన్ టెంపుల్ వారు దాదాపుగా 60 వేల మంది దర్శించుకుంటారని అంచనాతో భారీ ఏర్పాట్లు నిర్వహించారు.వర్షాకాలం కావడంతో టెంట్లని కూడా భక్తులకు ఎలాంటి ఇబ్బంది కాకుండా ఏర్పాటు చేశారు.భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా భారీ పోలీస్ బందోబస్తుతో పాటు ట్రాఫిక్ పోలీసులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకున్నట్లు ఇస్కాన్ టెంపుల్ మేనేజర్ సాచి నందన్ హరిదాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇస్కాన్ దేవాలయం సీతారాం, దాస్,చైతన్య, అవతార్,దాస్,మధుర కన్ను,దాస్,అనంత,ఆచిత్య,దాస్,లు పాల్గొన్నారు.





చెన్నయ్య, శ్రీనివాస్ ల కుటుంబ సభ్యులకు రూ.36 వేల చొప్పున అందచేస్తున్న సెక్యూరిటీ గార్డు ల సంక్షేమ సంఘం సభ్యులు

# మరణించిన సెక్యూరిటీ గార్డులకు ఆర్థిక సహాయం చేసిన సెక్యూరిటీ గార్డుల సంక్షేమ సంఘం సభ్యులు


బుద్వేల్, ఆగస్టు 16(నమస్తే ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో సెక్యూరిటీ గార్డులుగా విధులు నిర్వహిస్తు ఇటీవల మరణించిన చెన్నయ్య, శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు సెక్యూరిటీ గార్డుల సంక్షేమ సంఘం తరపున శనివారం రూ. 36వేల చొప్పున అందచేశారు. ఈ సందర్భంగా సెక్యూరిటీ గార్డుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు డి. సన్ని మాట్లాడుతూ, సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తు మరణించే వారి కుటుంబాలకు తోటి సెక్యూరిటీ గార్డులు సహకారం అందజేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. సెక్యూరిటీ గార్డులు ఒత్తిడికి గురికాకుండ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. వాకింగ్ చేయడం, మద్యపానానికి దూరం గా ఉండటం చేయాలన్నారు. కార్యక్రమంలో వర్శిటీ అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ యాదగిరి, సెక్యూరిటీ గార్డుల సంఘం నాయకులు ఎన్.రాము, వై.నర్సింహ్మా, ఎం.బాలయ్య, ఎం.హరిక్రిష్ణ, సి.నర్సింహ్మా, ఇ. యాదయ్య. డి ఎటయ్య, ఎ.దశరథ్, డి.క్రిష్ణ, సి.సుదాకర్, ఆనంద్ కుమార్. అమీర్ పాష, ఎం.రమేశ్, కె. సురేశ్, ఎం.వెంకటేశ లు పాల్గొన్నారు.



# రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు


చిన్నారి గోపిక


భజనలు




సాహస్


బుద్వేల్ ఆగస్టు 16(నమస్తే ఉదయం) : హరే కృష్ణ ... హరే కృష్ణ, కృష్ణ కృష్ణ హరే హరే అంటు అత్తాపూర్ రాంబాగ్ లో గల ఇస్కాన్ దేవాలయంలో భక్తులు శ్రీ కృష్ణా జన్మాష్టమి వేడుకలలో పాల్గొని పూజలు నిర్వహించారు. వేలాది మంది భక్తులు ఇస్కాన్ దేవాలయంలో శ్రీ కృష్ణుని దర్శించుకుని హరే కృష్ణ.. హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే.. హరే రామ హరే రామ రామ రామ హరే హరే అంటు ఆయన నామ స్మరణ చేస్తు పూజలు, భజనలలో పాల్గొన్నారు. వరాలు పడుతుండటంతో దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ వాటర్ ప్రూఫ్ టెంట్లను ఏర్పాటు చేశారు. దేవాలయం ఆవరణలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయగా, ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ జాగ్రత్తలు తీసుకున్నారు. దేవాలయంలో భక్తులకు దేవాలయ మేనేజర్ సాచినందన్ హరిదాస్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఇస్కాన్ దేవాలయం కు చెందిన సీతారాం దాస్. చైతన్య అవతార్ దాస్, మదుర కన్ను దాస్ ఆనంత అచిత్య దాస్ తదితరులు పాల్గొన్నారు.


ఇస్కాన్ ఆలయంలో

## శ్రీ కృష్ణుని వేషదారణలో అలరించిన చిన్నారులు :

బుద్వేల్, హైదర్ గూడ మార్కండేయనగర్ ప్రాంతాలకు చెందిన చిన్నారులు శ్రీ కృష్ణుల వేషదారణలో అందరిని అలరించారు. ప్రతి ఇంట్లో తమ పిల్లలను చిన్ని కృష్ణుల వేషధారణలో తయారు చేసి ప్రతి ఒక్కరు భక్తిని చాటుకున్నారు.



చిన్ని కృష్ణుల వేషదారణలో శ్రేయాన్, హార్దిక్ లు





శ్రీకృష్ణుని వేషధారణలో చిన్నారులు

### కుటుంబానికి ఆసరాగా (ఎన్ఎఫ్బిఎస్)

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకం

**పథకం అమలులో జిల్లా రెండవ స్థానం**

**ప్రజలకు విస్తృత అవగాహన అవసరం**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ, ఆగష్టు 16(నమస్తే ఉదయం): కుటుంబానికి ఆసరాగా నిలిచే వ్యక్తి అకస్మాత్తుగా కన్నుమూస్తే.. ఆ కుటుంబం ఆర్థికంగా కుప్పకూలిపోతుందని. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో అండగా నిలిచేందుకు.. లి"జాతీయ కుటుంబ ప్రయోజన పథకం " ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు ఈ పథకం ద్వారా పేదరికపు గీతకు దిగువనఉన్న కుటుంబాల్లో.. కుటుంబ పెద్ద మరణించినప్పుడు.. ఒకేసారి రూ.20,000 ఆర్థిక సహాయాన్ని అందుతుందని తెలిపారు.

**అర్హతలు:-**

మరణించిన కుటుంబ పెద్ద 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలి.

అట్టి కుటుంబం బీపీల్ ఫామిలీ (దారిద్ర్య రేఖ దిగువన ఉండాలి)

సహజ మరణం లేదా ప్రమాదవశాత్తు సంభవించిన... మరణం ఏదైనా.. మరణించిన రెండేళ్లలోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

నోట్: ఏఏబివై/జెబివై/అప్పతబందు స్కీం ల లబ్ధిదారులు అనర్హులు.

ఈ ఆర్థిక సహాయం సాధారణంగా కుటుంబంలోని వితంతువుకు లేదా అవివాహిత కుమార్తెకు లేదా వృద్ధ తల్లి/తండ్రి లకు లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.

జిల్లా లో ఈ పథకం అమలు కు క్షేత్ర స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెడుతున్నారని... ఎప్పటికప్పుడు వచ్చిన దరఖాస్తు లను ఆన్లైన్ లో అప్ లోడ్ చేయడం వల్ల... ఇప్పటివరకు 954 మంది దరఖాస్తు లను అప్లోడ్ చేయగ.... 880 మంది ఈ పథకం ద్వారా 20,000/- లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ కావడం జరిగింది అని కలెక్టర్ తెలిపారు.

**లబ్ధిదారుల వివరాలు:**

జనగామ డివిజన్:

469 మంది లబ్దిదారులకు గాను మొత్తం రూ.93,80,000-00

ఘనపూర్( స్టే) డివిజన్:

411 మంది లబ్దిదారులకు గాను మొత్తం రూ.82,20,000-00

జిల్లా వ్యాప్తంగా మొత్తం లబ్ధిదారులు 880 మంది కాగా మొత్తం లిరూ.1,76,00,000-00( ఒక కోటి డెబ్బై ఆరు లక్షలు)లిఈ పథకం పై ప్రజలకు గ్రామ, మండల అధికారులు వివిధ కార్యక్రమాలలో భాగంగా అవగాహన కల్పిస్తున్నారని... అర్హులైన ప్రతీ ఒక్కరు ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలన్నారు.

దరఖాస్తులను గ్రామ, మండల స్థాయి అధికారుల ద్వారా సంబంధిత పత్రాలతో మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని..ఆమోదం పొందిన తర్వాత.. సహాయం కోసం ప్రభుత్వం అధికారిక వెబ్సైట్లో సమాచారం నమోదు చేయడం జరుగుతుందన్నారు.

నేషనల్ సోషల్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్ ద్వారా ఈ పథకానికి కేంద్రం రాష్ట్రాలకు నిధులు అందిస్తోందన్నారు.

ఒకేసారి రూ. 20,000 నగదు సహాయం అందించడానికి జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్ఎఫ్బిఎస్ రూపొందించారని.ఈ పథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు.

ఈ చెల్లింపు కుటుంబంలోని వితంతువు లేదా అవివాహిత కుమార్తెకు చెందుతుందని

సహాయం చెల్లింపు లబ్ధిదారుడి బ్యాంక్ ఖాతాకు ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డిబిటి) ద్వారా చేయబడుతుందన్నారు .

గృహిణి(హోమ్ మేకర్)గా ఉన్న మహిళ కూడా మరణిస్తే ఈ పథకం ద్వారా సంబంధిత కుటుంబం సాయం పొందవచ్చన్నారు.



## మాజీ మేయర్ కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ 132వ జయంతి వేడుకలు

**సామాజిక రాజకీయ ఉద్యమాలకు నాంది పలికిన కృష్ణస్వామి జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం**

**అఖిల భారత ముదిరాజ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్**

కూకట్పల్లి, ఆగస్టు 16 (నమస్తే ఉదయం)కూకట్ పల్లి నియోజకవర్గ ముదిరాజ్ సంఘం అధ్వర్యంలో ముదిరాజ్ సంఘ వ్యవస్థాపకులు, మాజీ మేయర్ కీశే.స్వర్గీయ కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ 132వ జయంతి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ నేపధ్యంలో బాలానగర్ డివిజన్ పరిధిలో శనివారం బాలానగర్ శోభన బస్ స్టాప్ వద్ద అఖిల భారత ముదిరాజ్ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్ పాల్గొని కోర్వి కృష్ణస్వామి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సామాజిక రాజకీయ ఉద్యమాలకు నాంది పలికిన కృష్ణస్వామి జీవితం స్ఫూర్తిదాయకమని, ఆయన హైదరాబాద్ నగర తొలి మేయర్ గా 1957%-%1958 సంవత్సరానికి హైదరాబాద్ నగర మేయర్గా పనిచేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి కార్పొరేటర్ ఆగం పాండు, కూకట్ పల్లి నియోజకవర్గ ముదిరాజ్ సంఘం ఇంచార్జి అంబటి శ్రీనివాస్ ముదిరాజ్, పారిశ్రామికవేత్త మర్రి ప్రభాకర్, బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, బాలానగర్ ముదిరాజ్ సంఘం సభ్యులు బాలింగ్ రాము ముదిరాజ్, మహిళా అధ్యక్షరాలు కాలకుంట్ల స్వాతి, తులసి, పాలమూరు రాజు, ఈట్టెం సత్యనారయణ, ఇంద్రానగర్ బాలస్వామి, మల్లేష్, బంగారయ్య, పిట్ల రాజు, ముత్యాల మురళి, రవి, అశోక్, తిరుపతి ముదిరాజ్ మరియు ముదిరాజ్ మహా సభ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉట్టి కొడుతున్న చిన్ని కృష్ణుడు



చిన్ని కృష్ణుడు వేశాధారణలో కన్నయ్య

## అత్యంత వైభవోపేతంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

**విశ్వహిందూ పరిషత్ షష్ట్యాబ్ది స్థాపన దివస్ -మోహనకృష్ణభార్గవ**

**అలరించిన వేషధారణలు, నృత్యాలు, కోలాటాలు**

జనగామ, ఆగష్టు 16 (నమస్తే ఉదయం): : విశ్వహిందూ పరిషత్ షష్ట్యాబ్ది స్థాపన దివస్ పురస్కరించుకొని జనగామ జిల్లా విభాగ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో అత్యంత వైభవోపేతంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి, స్థాపన దివస్ వేడుకలు నిర్వహించారు. చిన్నారులతో రాధా కృష్ణుల వేషధారణ పోటీలు నిర్వహించారు, ఎనభై మంది చిన్నారులు రాధకృష్ణుల వేషధారణలో. పలువురు చిన్నారులు భగవద్గీత శ్లోకాలు, పాటలు, కీర్తనలు, కథలతో అలరించారు.. శోభాయమానంగా పండగ వాతావరణంలో చిన్నారులందరూ కలిసి నృత్యాలు చేసారు. ప్రదర్శనలో ఆకర్షణీయంగా నిలిచిన పలువురు విజేతలకు బహుమతులు ప్రదానం చేసారు. తొమ్మిది నెలల నుండి ఏడాది లోపు పిల్లలు సైతం బాలకృష్ణుడిగా బుడిబుడి అడుగులతో ముగ్ధులను చేసారు. చిన్నారులు, యువతీ యువకులు ఉట్టి కొట్టి ఆనందకేళిలో పాల్గొని తమని తాము శ్రీకృష్ణుడి తన్మయత్వంతో మైమరచిపోయారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు ప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా మోహనకృష్ణ భార్గవ మాట్లాడుతూ కృష్ణుడు జగద్గురువుగా మహత్తర గీతోపదేశం చేసి, మానవాళికి ధర్మసూత్రాలను బోధించారని, దుష్ట శిక్షణ శిష్ట రక్షణ, ధర్మసంస్థాపన కోసం అవతరించిన నారయణుడు మహాభారతాన్ని నడిపించాడని, కృష్ణుడి ఆరాధన మాత్రమే కాదు ఆయన చూపిన ధర్మమార్గంలో యువత నడవాలని, ధర్మ రక్షణ కోసం ముందు నిలవాలని అన్నారు. కృష్ణుడి జీవితమే ఆదర్శంగా పిల్లలు తప్పకుండా ప్రతీ రోజు భగవద్గీత పఠించాలని కోరారు. బాల్యం నుండి కృష్ణుడు చూపిన లీలలు, చేసిన రాక్షస సంహారాలు, కృష్ణ లీలలుగా నేటికి కీర్తింపబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో చిన్నారులు, తల్లిదండ్రులు, దేవాలయ కమిటీ సభ్యులు, విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దల్, మాతృమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## జనగామలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**శ్రీకృష్ణాష్టమి వేడుకలు కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు.**



శ్రీ కృష్ణ జన్మష్టమి వేడుకల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు దృశ్యం

జనగామ, ఆగష్టు 16 (ప్రభత ఉదయం): శ్రీ కృష్ణాష్టమి వేడుకల కమిటీ జనగామ జిల్లా ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో శ్రీ కృష్ణుడి రథోత్సవం జనగామ బస్టాండ్ చౌరస్తా నుండి నెహ్రు పార్క్ వరకు సాగింది ఇందులో ఒగ్గు కళాకారుల నృత్యాలు, మహిళల కోలాటాలతో, బాణాసంచా ధ్వనులతో, అత్యంత భక్తి శ్రద్దలతో సాగింది. తర్వాత ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వేదపండితుల ఆధ్వర్యంలో శ్రీ కృష్ణుడికి పూజలు నిర్వహించారు, చిన్నారులు కృష్ణుడి, గోపికల వేషాధారనతో అలరించారు, కూచిపూడి నృత్యంతో ఆకట్టుకున్నారు, తర్వాత చిన్నారులచే ఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించారు, అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో పులిహోర, స్వీట్స్ ఏర్పాటు చేసారు.. ఈ సందర్భంగా చిన్నారులకు బహుమతులు అందచేశారు, చివరగా ఈ వేడుకలలో పాల్గొని కార్యక్రమాన్ని విజవంతం చేయడంలో సహకరించిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ వారికి, పోలీస్ శాఖ వారికి, ప్రతి యాదవ సభ్యునికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు కమిటీ ముఖ్య నాయకులు కనుగంటి ముత్తయ్య యాదవ్ ,అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు బనుక సిద్దిరాజ్ యాదవ్, మాజీ ఏఎంసీ చైర్మన్ బల్దే సిద్దిలింగం, వారాల రమేష్, తోటకూరి పాండు కృష్ణ, సాధం రాజయ్య,బక్క నాగరాజ్, కాస భాస్కర్, మారబోయిన పాండు,సింగారి ప్రశాంత్, బోడ నరేందర్,సంపత్,చౌదరపల్లి శేఖర్, బిక్షపతి, మారబోయిన ప్రకాశ్,శ్రీనివాస్,యూ రవి , సాదం మధు, సతీష్, ప్రభాకర్,రాజు,రవి యాదవ్,లింగయ్య, రాజేష్,రమేష్ మరియు కుల సంఘాల నాయకులు, శ్రీకృష్ణుడు భక్తులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని తీసుకు వెళుతూ...

బుద్వేల్, ఆగస్టు 16(నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి పల్లె చెరువు సమీపంలో వినాయక విగ్రహ తరలింపులో అపశృతి చోటుచేసుకుంది.... లాల్ దర్వాజాకు చెందిన కొంతమంది వినాయక విగ్రహాన్ని తీసుకెళ్తూ ఉండగా ప్రమాదవశాత్తు తీసుకెళు_న్న ట్రోజర్ వాహనం అదుపు తప్పి వినాయక విగ్రహం ధ్వంసం అయింది. సంఘటన స్థలానికి చేరుకున్న మైలర్ దేవ్ పల్లి పోలీసులు, స్థానికుల సహకారంతో వినాయకుని విగ్రహానికి పూజలు నిర్వహించి అనంతరం పల్లె చెరువులో నిమజ్జనం నిర్వహించారు



పాతబస్తీకి వినాయకుని తీసుకువెళ్తున్న ట్రక్కు మైలార్ దేవుపల్లి పల్లెచెరువు వద్ద బోల్తా

## చేనేత అవార్డు గ్రహీతను సన్మానించిన ఎమ్మెల్యే జిఎంఆర్




కొత్తకోట, ఆగస్టు 16(నమస్తే ఉదయం) కొత్తకోట మున్సిపాలిటీ వీవర్స్ కాలనీకి చెందిన సారంగి రాములు కి ఈనెల ఏడవ తేదీ కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా జాతీయ చేనేత అవార్డును రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. అవార్డు రావడంలో విశేషంగా కృషిచేసిన దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ జి మధుసూదన్ రెడ్డి కి సారంగి రాములు కుటుంబ సభ్యులును ఎమ్మెల్యే జిఎంఆర్ శనివారం సన్మానించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎమ్మెల్యే జిఎంఆర్ కుక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, బోయోజ్, కృష్ణారెడ్డి, వెంకట్ నారాయణ, బాల నారాయణ, జెసిపి రాములు, కౌన్సిలర్ రామ్మోహన్ రెడ్డి, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బుద్వేల్ శ్రీ కుసుమ హర నాథ బాబా మందిరం ఆవరణలో శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉట్టి కొడుతున్న యువకులు.


## గోపాల...గోపాల




కృష్ణాష్టమి సందర్భంగా పూజల్లో పాల్గొన్న వేణుగోపాల్, మాధవి దంపతులు.




ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన కృష్ణవేణి కుటుంబ సభ్యులు.





రాధాకృష్ణులుగా ముస్తాబైన చిన్నారులు.



గోపిక వేషధారణతో కందుకూరి అరహ.



శ్రీకృష్ణుడి వేషధారణతో కందుకూరి అభయ రామ్.

### అమెరికాలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు.

**శ్రీ కృష్ణుడి, గోపికల వేషధారణల్లో ఆకట్టుకున్న అభయ రామ్, అరహ**

నమస్తే ఉదయం బ్యూరో, ఆగస్టు 16:( నమస్తే ఉదయం) అమెరికాలోని న్యూ జెర్సీ నగరంలో కృష్ణాష్టమి వేడుకలను శని వారం ఘనంగా జరుపుకున్నారు. అమెరి కాలో స్థిరపడిన రాచూరి వేణుగోపాల్, కందుకూరి రాజేష్ కుటుంబ సభ్యులు శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని అక్కడ ఉన్న ఆలయాల్లో భక్తి, శ్రద్ధలతో పూజలు నిర్వహించి నైవేద్యాలను సమర్పించారు. హిందువులు అత్యంత ఘనంగా జరుపుకునే పండగలలో కృష్ణాష్టమి ఒకటని, శ్రీ మహా విష్ణువు అవతారం అయిన శ్రీ కృష్ణుడి పుట్టినరోజే శ్రీకృష్ణ జన్మాష్టమిని ప్రతి ఏటా శ్రావణ మాసం లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటామని వేణుగోపాల్ కుటుంబ సభ్యులు తెలిపారు. తమ కుటుంబంలో చిన్నారులైన కందుకూరి అభయ్ రామ్ శ్రీకృష్ణుడి గా, కందుకూరి అరహ గోపిక వేషధారణలతో అల్లరి చేస్తూ కుటుంబ సభ్యులందరినీ ఆకట్టుకున్నారని తెలిపారు. ఈ కృష్ణాష్టమి వేడుకల్లో కుటుంబ సభ్యులు రాచూరి మాధవి, యాదగిరి, కృష్ణవేణి, కౌశిక్, శివాని, రాజేష్, ప్రియాంక, విజయ్, భారతి తదితరులు పాల్గొన్నారు.

# ఖజానా జ్యువెలరీ షాపు దోపిడీ కేసు
# ఛేదించిన పోలీసులు


మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ వినీత్


నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న ఆభరణాలు

**అంతర్ రాష్ట్ర ముఠాకు చెందిన ఇద్దరిని అరెస్టు చేసిన పోలీసులు**

**లినిందితుల నుండి 900 గ్రాములు బంగారం పూత పూసిన వెండి**

**ఆభరణాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు**

**దోపిడీలో పాల్గొన్న ఏడుగురు సభ్యులు బీహార్ రాష్ట్రానికి చెందినవారే**

శేరిలింగంపల్లి , ఆగస్టు 16(నమస్తే ఉదయం) నగరంలో తీవ్ర సంచలన సృష్టించిన ఖజానా జ్యువెలరీ షాపు దోపిడి కేసును సైబరాబాద్ పోలీసులు ఛేదించారు. అంత రాష్ట్ర ముఠాలోని ఏడుగురు సభ్యుల్లో ఇద్దరిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 900 గ్రాములు బంగారం పూత పూసిన వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులందరూ బీహార్ రాష్ట్రానికి చెందిన వారేనని మాదాపూర్ డిసిపి వినీత్ తెలిపారు. గచ్చిబౌలిలోని మాదాపూర్ డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిందితుల వివరాలను డిసిపి వెల్లడించారు. ఖజానా జ్యువెలరీ దోపిడీ కేసులో ఇద్దరినీ అరెస్టు చేయగా ఐదుగురు పరారిలో ఉన్నారని తెలిపారు. నిండుతుల నుండి 900 గ్రాములు గోల్డ్ కోటెడ్ వెండి ఆభరణాలు స్వాధీనం తీసుకున్నామన్నారు. ఈ నెల 12న చందానగర్ లోని ఖజానా జ్యువెలరీలో దోపిడీ జరిగిన వెంటనే పది బృందాలను ఏర్పాటు చేసి ఎస్ఓటి , క్రైమ్స్, లా అండ్ ఆర్డర్ పోలీసులతో కలిసి 24 గంటల్లో కేసును ఛేదించినట్లు తెలిపారు. ఈ గ్యాంగ్ లో మొత్తం ఏడుగురు ఉన్నారని నిందితులందరు బీహార్ కు చెందిన వారే అన్నారు. ఇందులో ఆరుగురు ఖజానా జ్యువెలరీ షాపుకు వచ్చారని డీసీపీ తెలిపారు. లాకర్ తాళాలు ఇవ్వలేదని డిప్యూటీ మేనేజర్ పై కాల్పులు జరిపినట్లు చెప్పారు. పూణే దగ్గర ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నామని వివరించారు. ఆశిష్ కుమార్ (22) దీపక్ కుమార్ సాహు (22) ఇద్దరినీ అరెస్ట్ చేయడం జరిందన్నారు. ఈ గ్యాంగ్ లోని ఒక్కొక్కరి మీద మూడు, నాలుగు కేసులు ఉన్నాయని తెలిపారు. ఏ1 గ్యాంగ్ లీడర్ పైన రెండు మర్డర్ కేసులతో పాటు దొపిడి కేసులు ఉన్నాయని వివరించారు. జగద్గిరిగుట్టలో నివాసముంటున్న ఆశిష్ కుమార్ ఇంటికి బీహార్ గ్యాంగ్ వచ్చి బంగారు షాపులపై 12 రోజులుగా రెక్కీ నిర్వహించారన్నారు.

రెండు బైక్ లా మీద ఆరుగురు వచ్చారని దొంగతనం చేసిన సమయంలో బైక్ నెంబర్ ప్లేట్లు మార్చారని పేర్కొన్నారు. దీపక్ కుమార్ నిందితులకు ఆశ్రయం కల్పించడం తోపాటు చోరీ చేయడానికి బైక్ సమకూర్చాడు. రెక్కి చేసిన సమయంలో ఖజానా జువెలరీ షాపులో బంగారం ఎక్కువగా ఉండడంతోపాటు సెక్యూరిటీ సరిగా లేకపోవడం తో పాటు పారిపోవడానికి కూడా ఈజీగా ఉందని ఖజానాను ఎంచుకున్నారు. ఈ అంతర్ రాష్ట్ర గ్యాంగ్ తెలంగాణలో దోపిడీకి పాల్పడటం ఇదే మొదటి సారి అన్నారు. బెంగాల్, బీహార్‌లలో 4 కోట్లు విలువ చేసే రాబరీ చేయడం జరిగింది. బంగారం షాపులు వద్ద పటిష్టమైన సెక్యూరిటీని షాపు యాజమాన్యాలు ఏర్పాటు చేసుకోవాలని డిసిపి వినీత్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటి డిసిపి శోభన్ బాబు. క్రైమ్ డిసిపి ముత్యం రెడ్డి మియాపూర్ ఏసిపి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ధర్మ పరిరక్షణే.. విశ్వహిందూ పరిషత్ లక్ష్యం

గద్వాల ప్రతినిధి, ఆగస్టు 16 (నమస్తే ఉదయం)హిందూ సమాజాన్ని ఏకీకృతం చేయడం, లోక కల్యాణం కోసం సమాజసేవ చేయడం తద్వారా హిందూ ధర్మాన్ని రక్షించడమే లక్ష్యంగా విశ్వహిందూ పరిషత్ పని చేస్తోందని విహెచ్ పి వక్తలు పేర్కొన్నారు. శనివారం గద్వాల కోటలోని భూలక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయంలో విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించినటువంటి జిల్లా అధ్యక్షులు ఫణి మోహన్ రావు విశ్వహిందూ పరిషత్ చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన విజయాల గురించి వివరించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఆర్ఎస్ఎస్ సంఘ ఛాలక్ గోపాల్ రావు ఎగ్గొటే విశ్వహిందూ పరి పరిషత్ స్థాపనలో ఆర్ఎస్ఎస్ రెండవ సర్ సంఘ ఛాలక్ శ్రీ గోల్వాల్కర్ గురూజీ చేసిన కృషి , నిర్వర్తించిన ముఖ్య భూమిక గురించి వివరించారు .ముఖ్య వక్తగా విచ్చేసిన ఆర్ఎస్ఎస్ విభాగ ప్రచారక్ దేవేంద్ర రాజు 1,000 సంవత్సరాల విదేశీ పాలన వల్ల హిందువులలో కలిగిన ఆత్మ విస్మృతి వలన భారతదేశం గడచిన సంవత్సరాల్లో ఎదుర్కొన్న సమస్యల గురించి వివరించారు. ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే అని పలికిన భగవాన్ శ్రీకృష్ణుడు జన్మించిన పవిత్రమైనటువంటి జన్మాష్టమి రోజు విశ్వహిందూ పరిషత్ ఏర్పడడం కాకతాళీయం కాదు అని ఇది భగవత్ సంకల్పమని వివరించారు. హిందూ ధర్మం పటిష్టంగా సురక్షితంగా వికాసం చెందినప్పుడే భారతదేశం విశ్వ గురువుగా విరాజుల్లుతుందని వారు తెలియజేశారు.

ప్రతి హిందువు ధర్మ నిష్ట కలిగి సంఘటితమై తమ ధర్మంపై జరుగుతున్న దాడులను, కుట్రలను ఎదుర్కొని తిప్పి కొట్టవలసిన ఆవశ్యకత ఉందని చెప్పారు. అనంతరం గద్వాల మున్సిపాలిటీ ఎదురుగా ఉన్న గద్వాల రాజుల పరాక్రమానికి చిహ్నంగా ఉన్న రామలక్ష్మణ ఫిరంగి ముందు ఉన్నటువంటి విశ్వహిందూ పరిషత్ జెండా జెండా కట్ట దగ్గర కాషాయధ్వజాన్నీ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సహ కార్యదర్శులు శ్రీకాంత్ రెడ్డి, మనోజ్ రెడ్డి, భజరంగ్ దళ్ సంయోజక్ తిరుపతి మణి, ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, మమత, విశ్వ సంపర్క్ ప్రముఖ్ ఆలూరు రాము, విజయ్ కుమార్, దేవదాస్, మల్లికార్జున సాక్ రే, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యం

**ప్రమాదకరంగా మారిన నాలా**

రాజేంద్రనగర్, ఆగస్టు 16 (నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్ గూడ లక్ష్మీ నగర్ లో వరద నీటి కోసం తవ్వి పైకప్పు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదకరంగా మారింది. గత నెల రోజులుగా ఈ దారి ఉండ వెళ్లాలంటే వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. జిహెచ్ఎంసి అధికారులు నిర్వహణ లోపం కారణంగా రోడ్డు గుండా వరద నీటితో పారుతూ రాకపోకలకు ఇబ్బందులు పడాల్సి వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిహెచ్ఎంసి అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.




# ఘనంగా కృష్ణాష్టమి

**ఆలయాల్లో ప్రత్యేక పూజలు**

**అలరించిన చిన్నారుల వేషధారణ**



గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 16(నమస్తే ఉదయం)కృష్ణాష్టమి వేడుకల ను జిల్లావ్యాప్తంగా శనివారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆలయా ల్లో ప్రత్యేక పూజలు చేశారు. పలు గ్రామా ల్లో ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణతో ఆకట్టుకున్నారు.

కేటిదొడ్డి:కృష్ణాష్టమి వేడుకలను ధరూర్, కేటిదొడ్డి మండలాలో ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణతో ఆకట్టుకున్నారు.

# మున్సిపల్ కార్మికులకు ప్రమాద బీమా కల్పించాలి

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు**



గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 16(నమస్తే ఉదయం)మున్సిపల్ కార్మికులకు ప్రమాద బీమా కల్పించాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయు అనుబందం)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం రాజమల్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో జరిగిన మూడవ జిల్లా మహాసభలకు ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ప్రమాద బీమా కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జీవితాంతం ప్రజలకు సేవలు అందించిన అందించిన మున్సిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత లేకపోగా, కనీసం ప్రమాద బీమాను కూడా కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. రాజీలేని పోరాటాల ద్వారా ప్రభుత్వాల మెడలు వంచి తమ హక్కుల సాధించగలుగుతారని అన్నారు. కార్మికులకు న్యాయంగా రావలసిన నెలవారి సరుకులను అందజేయడంలో ప్రభుత్వంతో పాటు జిల్లాస్థాయి అధికారి యంత్రంగం విఫలమవుతున్నదని విమర్శించారు. శ్రమకు తగ్గ వేతనాలు ఇవ్వకపోగా పండగ సెలవులు ఇవ్వటం లేదని,పని గంటలను పెంచుతున్నారని అన్నారు. నెల నెల సక్రమంగా వేతనాలు ఇవ్వడం లేదని, పిఎఫ్ కార్మికులను అందజేయడంలో బాధ్యతరాహిత్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జిల్లా లో ఈఎస్ ఐ లేకపోవడం వల్ల కార్మికులు అనారోగ్యాలకు గురైన సందర్భలలో సొంత డబ్బులు ఖర్చు పెట్టవలసిన పరిస్థితి ఉదన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ... రెండవ పీఆర్సీ ని అమలు చేయాలని, మున్సిపల్ కార్మికులకు కేటగిరి వారిగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహాసభల ప్రారంభ సూచికగా సీఐటీయు జెండాను జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి ఆవిష్కరణ చేశారు.మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మహేందర్ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. జిల్లా అధ్యక్షులు గట్టన్న సభాధ్యక్షతన జరిగిన ఈ మహాసభలకు సీఐటీయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ. వెంకటస్వామి, వివి నరసింహ, జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేర్ నరసింహ,పట్టణ అధ్యక్ష కార్యదర్శులు శివ, రవి,కోశాధికారి మహేష్, సంజీవ రాజు, ప్రభుదాస్, లక్ష్మన్న, లక్ష్మి దేవి, లలితమ్మ, సత్యమ్మ, నరేష్, వీరేష్, జిల్లాలోని గద్వాల, అయిజ, వడేపల్లి, అలంపూర్ మున్సిపాలిటీల నుండి కార్మికులు హాజరయ్యారు.



# కృష్ణతత్వం మానవుని మనసులో ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తుంది

**టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్**

కూకట్‌పల్లి, ఆగస్టు 16 (నమస్తే ఉదయం) కృష్ణ తత్వం మానవుని మనసులు ఆత్మహత్యన్ని పెంపొందింపజేస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అన్నారు. శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్, ఇందిరానగర్ (ఐడిపిల్ గుడిసెలు) శ్రీ నంద గోకుల యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, మేకల సుదర్శన్, శివ చౌదరి, వలకొండ ప్రభాకర్ రావు, గెంటే నరసింహ, గజ్జెల శివ, వాసు చౌదరి పాల్గొన్నారు.

## ద్వాపర యుగంలో జన్మించిన శ్రీకృష్ణుని మహెూన్నత వ్యక్తిత్వం, జీవన విధానం నేటి కలియుగంలోను మనకు గొప్ప ప్రేరణిస్తాయి

**శ్రీకృష్ణుడు ప్రవచించిన గీత కేవలం ఆధ్యాత్మిక బోధనాలకే పరిమితం కాదు,**

**అదొక విజ్ఞాన భాండాగారం:**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం**

కూకట్‌పల్లి, ఆగస్టు 16 (నమస్తే ఉదయం)కృష్ణాష్టమి పురస్కరించుకొని బాలానగర్ డివిజన్ ఇంద్రానగర్ లో శ్రీ నంద గోకుల యాదవ సంఘం ఆహ్వానం మేరకు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. పిల్లలు గోపికలు, కృష్ణుని వేషధారణలో ఆటపాటలతో సందడి చేసారు. సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ... ఎన్ని అవాంతరాలు వచ్చినా, కష్టసుఖాలను సమాభావంతో స్వీకరిస్తూ, అమూల్యమైన ఈ జీవితాన్ని పండుగగా మలుచుకోవాలనే సందేశాన్ని శ్రీకృష్ణ పరమాత్ముని జీవితం మనకు అందిస్తుందని అన్నారు. కృష్ణతత్వం మానవుని మనసులో ఆత్మస్థైర్యం పెంపొందిస్తుందని ప్రేమ, త్యాగం, ధైర్యం, సహనం మానవజీవితంలో అంతర్భాగమై ఉన్నాయన్నారు. ఆదర్శపుత్రుడు, సోదరుడు, మిత్రుడు, సంబంధ బాంధవ్యాలతో సంబంధం లేకుండా ఎల్లపుడూ ధర్మానికి అండగా నిలిచే ఆదర్శ సారధిగా భగవాన్ శ్రీ కృష్ణుడు జీవిత మార్గం ఆచరణీయం. శ్రీ కృష్ణుడు బోధించిన భగవద్గీత మానవాళికి మార్గదర్శకమని, కృష్ణాష్టమి పర్వదినం ప్రజల జీవితంలో ఆనందం,




శాంతి నింపాలని శ్రీకృష్ణ భగవానుడిని కోరుకున్నామని తెలిపారు. యాదవ సంఘం అధ్యక్షులు నాగరాజు యాదవ్, ఉపాధ్యక్షులు మధు యాదవ్, కార్యదర్శి రాము యాదవ్, ట్రెజరర్ స్వామి యాదవ్, తిరుపతయ్య యాదవ్, సత్యం యాదవ్, మౌలాలి యాదవ్, శ్రీను యాదవ్, నరసింహ యాదవ్, నాగరాజు యాదవ్, ఈశ్వర్ యాదవ్, గణేష్ యాదవ్, మధు యాదవ్, భాస్కర్ యాదవ్, బాలకృష్ణ యాదవ్, యాదవ సంఘం సభ్యులు, మహిళలు, నాయకులు, స్థానిక వాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆల్విన్ కాలనీ పాపమ్మ బస్తీలో ప్రవహిస్తున్న మురుగునీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్**



కూకట్‌పల్లి, ఆగస్టు 16 (నమస్తే ఉదయం)శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ లో గల పంచమి కాలనీ హనుమాన్ నగర మధ్య లో డ్రైనేజీ పైపులైన్ పగిలి మురుగు నీరు అల్విన్ కాలనీ ప్రధాన రోడ్డు గుండా పాపమ్మ బస్తి లో ప్రవహిస్తున్న విషయాన్ని స్థానికుల పిర్యాదు మేరకు తెలుసుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గాంధీ కి కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ వివరించారు. ఆయన ఆదేశాలతో స్థానిక నాయకులు జిల్లా గణేష్ సంబంధిత అధికారులు డిజిఎం నాగప్రియ, ఏఈ జాన్సీ కి సమస్య వివరించి తాత్కాలికంగా పరిష్కరించారు. ఈ సమస్యని త్వరితగతిన కొత్త పైపులైన్ వేసి పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని సంబంధిత అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పంచమి గణేష్, కేదార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



కయ్యుం నగర్ లో జరిగిన షియా ముస్లిం ల ర్యాలీ సందర్భంగా బందోబస్తు ఏర్పాటు చేసిన అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. “RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733